క్లుప్తంగా

ఘనంగా మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ట



మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న అనురాధ, జగన్‌మోహన్

కె.కోటపాడు : అర్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మరిడిమాంబ ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను గ్రామస్తులు సోమవారం వైభవంగా జరిపారు. ఆలయ శిఖరప్రతిష్ట, దర్పణ దర్శనం అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యాన్ని కల్పించారు. అమ్మవారిని జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, సర్పంచ్ బోశెం సందీప్, మాజీ సర్పంచ్ బోశెం కృష్ణారావు, కింతాడ సర్పంచ్ బండారు ముత్యాలనాయుడులు దర్శించుకొని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు.

ఎక్సైజ్ సీఐగా ఉపేంద్ర బాధ్యతల స్వీకరణ



ఎల్.ఉపేంద్ర

మాడుగుల రూరల్ : మాడుగుల ఎక్సైజ్ సీఐగా ఎల్.ఉపేంద్ర నియమితులయ్యారు. ఆయన పార్వతీపురం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. మాడుగుల ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గోపాలపట్నం, అనకాపల్లి, పాడేరు, తదితర ప్రాంతాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తమ పరిధిలో మత్తు పదార్థాలు అక్రమ రవాణాను అరికట్టేందుకు, నాటుసారా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధిక నేరాలు చేస్తున్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

తాండవ కాలువలో పూడికతీత



భూమి పూజ చేస్తున్న సర్పంచ్ చింతల్లి, తాండవ చైర్మన్ సత్యనారాయణ

నాతవరం : మాధవనగరం పంచాయతీ పరిధిలో తాండవ ఎడమ కాలువ పూడికతీత పనులు సోమవారం ప్రారంభించారు. ఉపాధి పథకంలో రూ.కోటి 50 లక్షలతో చేయనున్న పనులకు సర్పంచ్ సామల చింతల్లి, తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కె.సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ నిధులతో తాండవ కాలువలో పూడిక తీయడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు 55వేలు పని దినాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

సచివాలయాల్లో సిబ్బంది కొరత

బుచ్చెయ్యపేట : వడ్డాది పంచాయతీ గ్రామ సభ సర్పంచ్ కోరుకోండ కామలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో రెండు సచివాలయాల్లో సిబ్బంది కొరత గురించి స్థానికులు గ్రామ సభ దృష్టికి తీసుకొచ్చారు. సచివాలయం -1 నలుగురు, సచివాలయం-2 లో ముగ్గురు మాత్రమే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. కొంత మంది సిబ్బంది డిప్యూటేషన్ మీద వెళ్లి పోయారని, ఉన్న సిబ్బంది మీద పని ఒత్తిడి పెరుగుతుందని పలువురు సభ దృష్టికి తీసుకొచ్చారు. వెల్ఫేర్ సహాయకులు లేకపోవడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ట

నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధి అప్పన్నదొరపాలెంలోని శ్రీసీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు హాజరయ్యారు. శ్రీసీతారాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట అనంతరం సీతారాములకు విశేష పూజలు నిర్వహించారు.

పెసా చట్టంలో హక్కులు కల్పించాలి

నాతవరం : గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు అమలు చేసిన నాడే అంబేడ్కర్ ఆశయ నేరవేరినట్టు అవుతుందని నర్సీపట్నం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి గంగరాజు అన్నారు. సరుగుడు పంచాయతీలో సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు అధ్యక్షతన పెసా కమిటీ గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ సభలో గంగరాజు మాట్లాడుతూ గిరిజనులకు పెసా చట్టం ఒక వరం లాంటిదన్నారు. చట్టంలో పొందుపరిచిన గిరిజనుల హక్కులను యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

మాడుగుల : మండలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. సోమవారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో ఫైర్ అధికారి వి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారం రోజుల పాటు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తామని ఫైర్ అధికారి తెలిపారు. అనంతరం ఎంపీపీ రాజారామ్ జెండా ఊపి ఫైర్ వారోత్సవాలు ప్రారంభించారు.





నాతవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి మాజీ జెడ్పీటీసీ విజయకుమార్



ఎం.బి.పట్నంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఝాన్సీరాణి



కె.జె.పురం కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ తదితరులు



వంటర్లపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు నాగరత్నం

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా వాడవాడలా నాయకులు, ప్రజలు, అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో అన్న సమారాధనలు జరిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని, అందించిన రాజ్యాంగ ఫలాలను వేనోళ్ల కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు పాటుపడాలని ఆకాంక్షించారు.



చౌడువాడ శాఖా గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పిస్తున్న పద్మావతి



వి.సంతపాలెం సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను వేసిన సర్పంచ్ దేవీలత



కె.కోటపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్



కింతలిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్

నాతవరం : మండలంలో వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. జైభీమ్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నేతల విజయకుమార్, పలువురు ప్రజా ప్రతినిధులుఅంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంబీపట్నంలో సర్పంచ్ కాళ్ల ఝాన్సీరాణి, చెర్లోపాలెంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన సూర్య చంద్ర అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

మాడుగుల రూరల్ : బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కింతలి గ్రామంలో సోమవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. కె.జె.పురం హౌసింగ్ కాలనీలో గల అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ జామి రమణబాబు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిపారు. తెలకలదీపంలో గల అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలకలదీపం అంబేడ్కర్ యూత్ సభ్యుల సారథ్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నసమారాధన ఏర్పాటు చేశారు. వంటర్లపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కె.కోటపాడు : అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా వి.సంతపాలెం సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద సర్పంచ్ లెక్కల దేవీలత నివాళులర్పించారు. చౌడువాడ శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎం.పద్మావతి, కె.కోటపాడు అయ్యన్న విద్యాసంస్థల్లో డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్ అంబేడ్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

మాడుగుల : స్థానిక గాంధీ పార్కు వద్ద ఎంపీపీ వెంకట రాజారామ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జమ్మాదేవిపేటలో సర్పంచ్ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్ వరహాలు, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా, రాఖీ శ్రీను, హేమంత్‌కుమార్, వాసు, మురళి పాల్గొన్నారు.

రావికమతం : అంబేడ్కర్ 134 జయంతి సందర్భంగా కొత్తకోటలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గల అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, సర్పంచ్ లోవరాజు, మాజీ సర్పంచ్ నీలవేణి గోవిందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ కాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మల్లేటి రాజు, బుంగా బుల్లిబాబు, ఎంపీటీసీ సభ్యులు పూడి దేవా, అప్పారావు శేఖర్ ఘనంగా నివాళులర్పించారు. దొండపూడిలో సర్పంచ్ రాజులమ్మ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

దేవరాపల్లి: డా. బీఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. వేచలంలో సోమవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, వైఎస్సార్‌సీపీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు వేచలపు గంగాధర్, దళిత పరిరక్షణ సంఘం సంఘం అధ్యక్షురాలు మరియమ్మ, సర్పంచ్ శతారినాయుడు, కొత్తపెంట సర్పంచ్ వెంకటరావు, ఎం.అలమండ, కలిగొట్ల ఎంపీటీసీలు వెంకటరావు, లక్ష్మి పాల్గొన్నారు.

గొలుగొండ: ఏఎల్‌పురంలో జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా పార్టీ అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో, గొలుగొండలో మాజీ ఎంపీపీ లక్ష్మినారాయణ, సర్పంచ్ కసిపల్లి బుజ్జి ఆధ్వర్యంలో, జోగుంపేటలో దళిత సంఘం నేతలు, మాజీ జడ్పీటీసీ చిట్ల చలపతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. జోగుంపేట, గొలుగొండలో అన్నసమారాధన జరిపారు.

దేవరాపల్లి : అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని కాశీపురం హైస్కూల్లో అంబేడ్కర్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆవిష్కరించారు. దేవరాపల్లి ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బోయిలకింతాడలో సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ దండే జాన్ విక్టర్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ వైస్ చైర్మన్ కొప్పాక వెంకటరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరిశింగిలో సర్పంచ్ గూడెపు రాము, స్థానిక నాయకులు సూర్యనారాయణ, కొండలరావు, తెనుగుపూడిలో ఉప సర్పంచ్ పెదనాయుడు, ఎంపీటీసీ ఈశ్వరమ్మ అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

మాడుగుల: సత్యవరంలో ఎంపీటీసీ తలారి అప్పారావు, సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి, కాంగ్రెసు పార్టీ నియోజక వర్గ నాయకుడు పడాల కొండలరావు, ఉపసర్పంచ్ వొమ్మలి పెంటయ్య వైఎస్సార్‌సీపీ నాయకులు రాజబాబు, వేపాడ రాజేష్, వేపాడ సోమనాథం, పంచాయతీ కార్యదర్శి విశాలక్ష్మి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచారు. జంపెనలో అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో అప్పారావు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానస పాదుపు సంఘం కార్యదర్శి పరమేశ్వరరావు, దళిత నాయకులు ఈశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిపారు.

రోలుగుంట : కంచుగుమల గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు పాల్గొన్నారు. రాజ్యాంగ ఫలాలను కాపాడుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆర్ఐ రామ్మూర్తి, వీఆర్వోలు, వీఆర్ఏలు పూలమాలలు వేశారు. కుసర్లపూడిలో సర్పంచ్ అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ తాతాజి ఆధ్వర్యంలో, కొంతలం, జె.నాయుడుపాలెం గ్రామాల్లో కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.



ఏఎల్‌పురంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో...

బుచ్చెయ్యపేట : వడ్డాదిలో అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు పూలమాలలు వేసి ఆయన త్యాగనిరతిని కొనియాడారు. పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో యూత్ సభ్యులు అన్నసమారాధనలు జరిపారు.

చోడవరం: చోడవరంతోపాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. అంబేడ్కర్ ట్రస్ట్ ప్రతినిధులు నడుపూరి సన్యాసిరావు, దేముడు మాస్టారు, వేచలపు ప్రకాష్, జుంజూరి అప్పారావు, వరప్రసాద్ పాల్గొన్నారు. గాంధీగ్రామంలో ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్‌లు గాడి అప్పారావు, లక్కవరంలో సర్పంచ్ వెంకటరమణ, దుడ్డుపాలెంలో సర్పంచ్ మాలిబాబు, గోవాడలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యారావు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. వాకర్స్ క్లబ్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు, క్లబ్ ప్రతినిధులు నివాళులర్పించారు. గజపతినగరంలో సర్పంచ్ మళ్ల శ్రీను, గౌరీపట్నంలో సర్పంచ్ చంద్రరావు, ఎస్సీ సెల్ ప్రతినిధి గణేష్ పాల్గొన్నారు.

చీడికాడ : అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని ఎంపీపీ కురచా జయమ్మ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు అన్నారు. చీడికాడలో సోమవారం జై భీమ్ యువజన సేవాసంఘం, వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్జునగిరి, చీడికాడలలో అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. జై భీమ్ అధ్వర్యంలో ఫ్లాగ్ ర్యాలీ నిర్వహించారు.యువజన విభాగం అధ్యక్షుడు స్వామి నాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు అప్పలనాయుడు, నారాయణమూర్తి, మహేష్, ఈర్లె చైతన్య, సిమ్మెంట్ నాయుడు, జై భీమ్ నేత బుచ్చిబాబు పాల్గొన్నారు.



కొత్తకోట అంబేడ్కర్ జయంతి వేడుకల్లో చోడవరం ఎమ్మెల్యే రాజు



వేచలంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



మాడుగుల గాంధీ పార్కులో అంబేడ్కర్‌కు ఎంపీపీ రాజారామ్ తదితరుల నివాళులు



గొలుగొండలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



చోడవరం అంబేడ్కర్ భవనం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ట్రస్టు ప్రతినిధులు



కంచుగుమల గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో చోడవరం ఎమ్మెల్యే రాజు



రోలుగుంట తహసీల్దార్ కార్యాలయంలో..

నర్సీపట్నం : అంబేడ్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నివాళులు అర్పించారు. పెదబొడ్డేపల్లి వైఎస్సార్ ట్యాంక్ బండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారిత కోసం బాబాసాహెబ్ ఎంతో కృషి చేశారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు గణమ్మ, కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, టౌన్ మహిళా అధ్యక్షురాలు కణితి అన్నపూర్ణ, పార్టీ నాయకులు కిల్లాడ లోవరాజు, కిల్లాడ శ్రీనివాసరావు, సుర్ల నాయుడు, అరుగుల్ల రాజుబాబు, తమరాన శ్రీను, గంటా లలిత, లోకవరపు శారద, ఎల్లేటి శ్రీను, దాడి బుజ్జి, చీటిల రాము, విజయ్, అర్జున్ వెంకట్రావు, లోకవరపు శ్రీను పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆర్డీవో వి.వి.రమణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. రిషి కాలేజీలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బలిఘట్టం అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పెదబొడ్డేపల్లి అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈరెల్లి సుధీర్ కుమార్, చిట్ల జోసెఫ్, కుపరాల దీపక్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 70 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కిరణ్, నాగరాజు, గంగునాయుడు, ఈశ్వరరావు పాల్గొన్నారు.



మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో కేక్ కట్ చేసిన అభిమానులు



జంపెన గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంపీడీవో అప్పారావు తదితరుల నివాళులు



బోయిలకింతాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బాబూరావు తదితరులు



తెనుగుపూడిలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉప సర్పంచ్ పెదనాయుడు, ఎంపీటీసీ ఈశ్వరమ్మ



గాంధీగ్రామంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ కాసు, సర్పంచ్‌లు



కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జై భీమ్ యువజన సేవా సంఘం నేతలు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, పార్టీ నాయకులు



బలిఘట్టం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి



వడ్డాదిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి

కె.కోటపాడు : పంచాయతీ అభివృద్ధి నిధులతో పాటు ఉపాధి నిధులతో గ్రామాభివృద్ధి జరపనున్నట్టు మండల పంచాయతీ విస్తరణాధికారి రమణి అన్నారు. వారాడలో సోమవారం సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టనున్న పనులకు గ్రామ సభ ద్వారా ఆమోదాన్ని తెలిపారు. అనంతరం ఈవోఆర్డీ మాట్లాడుతూ ప్రజలు పారిశుధ్యం మెరుగుకు తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బంది, క్లాప్‌మిత్రలకు వేరువేరుగా అందించాలని సూచించారు. వ్యాపారులు వారి దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. వైస్ ఎంపీపీ నాగవిజయలక్ష్మి, ఉప సర్పంచ్ గోవింద, పంచాయతీ కార్యదర్శి సరోజిని పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వివక్ష వీడాలి

మాకవరపాలెం : ఉపాధి పనులు కల్పించడంలో రాజకీయ వివక్ష వీడాలని మాకవరపాలెం మండలం, మామిడిపాలెం గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. గ్రామంలోని టీడీపీ వారికి పనులు కల్పించి, వైఎస్సార్ మద్దతుదారులకు పనులు కల్పించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పని కల్పించకపోవడంతో వెనుతిరిగామని చెబుతున్నారు. ఈ వివక్షపై గతంలో ఎంపీడీవో కార్యాలయంలో వద్ద ఆందోళన చేసినా, ఎంపీడీవో, ఏపీవో ఏమాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. గతంలో ఎప్పుడూ ఉపాధి పనుల్లో రాజకీయ వివక్షలేదని, ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే ఉపాధి కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు.

సాగు భూమికి హక్కు కల్పించండి..

నర్సీపట్నం : తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి హక్కు కల్పించాలని వి.మాడుగుల మండలం, సాగరం గ్రామానికి చెందిన పాము సత్యవతి రెవెన్యూ అధికారులను వేడుకుంది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు అయిన విషయం తెలియక ఆర్డీవోకు విన్నవించుకునేందుకు భూ బాధితురాలు సత్యవతి కుటుంబ సభ్యులతో సోమవారం ఆర్డీవో కార్యాలయానికి వచ్చింది. మీడియా ముందు బాధిత కుటుంబ సభ్యులు గోడు వెళ్లబుచ్చారు. దశాబ్దాల నుంచి భూమి శిస్తు చెల్లిస్తున్నాను.. సర్వే నెంబరు 208-1లో 41 సెంట్లు భూమి పిత్రార్జితంగా తనకు సంక్రమించిందని అయితే భూమి విలువ పెరగడంతో తమ గ్రామానికి చెందిన కొంత నాయకులు భూమిని కాజేయాలని చూస్తున్నారని,తనకు పాసుపుస్తకం రాకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన చెందింది.

కొవ్వూరులో 100 మందికి నేత్ర పరీక్షలు

రోలుగుంట: కొవ్వూరు గ్రామంలో నర్సీపట్నం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన చిన్న వయస్సు పిల్లలు, వృద్ధులు అన్ని వయస్సుల వారికి సుమారు 100 మందికి కంటి వైద్య నిపుణుడు కృష్ణ ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. హర్షద్ అలీ అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీపీ శ్రీనివాసరావు శిబిరం నిర్వహణకు సహకారం అందించారు.

ఘనంగా స్వయంభూ గంగాలమ్మ తీర్థం



గంగాలమ్మను దర్శించుకుంటున్న మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలునాయుడు

మాడుగుల రూరల్: కె.జె.పురం తాచేరు నది సమీపంలో పెంటసేరీలో వెలిసిన శ్రీ స్వయంభూ గంగాలమ్మతల్లి తీర్థం సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి 51 ఘటాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు.